శ్రీ వరసిద్ధి వినాయక వ్రత విధానము & కథ

మీకు,
మీ కుటుంబ సభ్యులకు
వినాయక చవితి
శుభాకాంక్షలు

వేద చైతన్య వాహిని

॥ వినాయక చవితి పూజా విధానం ॥

ముందుగా కుంకుమ బొట్టు పెట్టుకుని, నమస్కరించుకుని, ఈ విధంగా ప్రార్థించుకోవాలి.

॥ ఓమ్ గణేశాయ నమః ॥
॥ ఓమ్ నమః శ్శివాయః ॥
॥ ఓమ్ శ్రీ మాత్రే నమః ॥
॥ ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే ॥
॥ ఓం శ్రీలలితా మహాత్రిపురసుందరీ పరాభట్టారికా సమేత
శ్రీచంద్రమౌళీశ్వరాయ నమః ॥

॥ శ్రీవిఘ్నేశ్వర ధ్యానం ॥

ఓం శుక్లాంబరధరం దేవం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ॥

॥ శ్రీగురు ప్రార్థన ॥

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరం బ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః ॥
చిత్రం వటతరోర్మూలే వృద్ధాః శిష్యాః గురుర్యువా ।
గురోస్తు మౌన~వ్యాఖ్యానం శిష్యాస్తుచ్ఛిన్నసంశయాః ॥
శ్రీగురోః శివానంద~దక్షిణామూర్తే భక్తానుగ్రహకారక ।
అనుజ్ఞాం దేహి భగవన్ శ్రీగజానన యజనాయ~మే ॥

॥ శ్రీసరస్వతి ప్రార్థన ॥

సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదాః ॥

॥ శ్రీపంచాయతన ప్రార్థన ॥

ఓం గణేశంచ దినేశంచ వహ్నిమ్
విష్ణుం శివ శివాయేతి నమో నమః

॥ శ్రీగురు ప్రార్థన ॥

శ్రీనాథాదిగురుత్రయం, గణపతిం, పీఠత్రయం, భైరవం,
సిద్ధౌఘం, వటుకత్రయం, పదయుగం, దూతీక్రమం, మండలమ్
వీరాద్యష్టచతుష్కషష్ఠినవకం, వీరావళీ పంచకం
శ్రీమన్మాలినిమంత్ర~రాజసహితం వందే గురోర్మండలమ్

॥ ప్రార్థన ॥

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే ॥

అయం ముహూర్తస్సుముహూర్తోస్తు ॥

తదేవలగ్నం, సుదినం తదేవ, తారాబలం చంద్రబలం తదేవ
విద్యాబలం దైవబలం తదేవ, లక్ష్మీపతే తేంఘ్రి యుగంస్మరామి ॥

లాభస్తేషాం, జయస్తేషాం, కుతస్తేషాం పరాభవః
యేషామిందీవర శ్యామో హృదయస్థో జనార్దనః ॥

ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమా మ్యహం ॥

సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః,
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః
ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః,
వక్రతుండ శ్శూర్పకర్ణో, హేరంబః స్కంధ పూర్వజః ॥

అష్టావష్టా చ నామాని యః పఠేచ్ఛృణయాదపి
విద్యారంభే వివాహేచ ప్రవేశ నిర్గమేతథా
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్యనజాయతే
అభీప్సితార్థ సిద్ధర్థ్యం , పూజితో యస్సురైరపి,
సర్వవిఘ్నచ్ఛి దేత స్మై గణాధిపతయే నమః ॥

॥ ఆచమనం ॥

(నమస్కరించుకుని ఆచమనం చేయాలి. ఎడమచేతితో ఉద్ధరిణ పట్టుకుని, నీటి పాత్ర నుంచి మూడుసార్లు నీటిని కుడి చేతిలో వేసుకుంటూ

ఓమ్ కేశవాయ స్వాహా

ఓమ్ నారాయణాయ స్వాహా

ఓమ్ మాధవాయ స్వాహా

అని చెపుతూ నీటిని తాగాలి.

హస్తం ప్రక్షాళ్య అంటూ ఉద్ధరిణతో నీటిని తీసుకుని చేతిని కడుక్కోవాలి.)

ఓమ్ గోవిందాయ నమః	ఓమ్ పద్మనాభాయ నమః	ఓమ్ అధోక్షజాయ నమః
ఓమ్ విష్ణవే నమః	ఓమ్ దామోదరాయ నమః	ఓమ్ నారసింహాయ నమః
ఓమ్ మధుసూదనాయ నమః	ఓమ్ సంకర్షణాయ నమః	ఓమ్ అచ్యుతాయ నమః
ఓమ్ త్రివిక్రమాయ నమః	ఓమ్ వాసుదేవాయ నమః	ఓమ్ జనార్దనాయ నమః
ఓమ్ వామనాయ నమః	ఓమ్ ప్రద్యుమ్నాయ నమః	ఓమ్ ఉపేంద్రాయ నమః
ఓమ్ శ్రీధరాయ నమః	ఓమ్ అనిరుద్ధాయ నమః	ఓమ్ హరయే నమః
ఓమ్ హృషీకేశాయ నమః	ఓమ్ పురుషోత్త మాయ నమః	ఓమ్ శ్రీకృష్ణాయ నమః

ఉత్తిష్ఠంతు భూత పిశాచాః ఏతే భూమి భారకాః
ఏతేషామ విరోధేన బ్రహ్మకర్మ సమారభే.

॥ ప్రాణాయామం ॥

(ప్రాణాయామం చేయాలి. నాసిక ఎడమ రంధ్రం నుంచి గాలి పీలుస్తూ,
గాయత్రీ మంత్రాన్ని ఉచ్చరించాలి)

ఓం భూర్భువస్సువః దైవీ గాయత్రీ ఛందః. ప్రాణాయామే వినియోగః ।

ఓం భూః, ఓం భువః, ఓం సువః, ఓం మహః, ఓం జనః ఓం తపః
ఓం సత్యం, ఓం తత్స వితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్.
ఓ మాపో జ్యోతీ రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్.

(దీపారాధన వెలిగించి ఈ విధంగా సంకల్పము చెప్పుకోవాలి)

॥ సంకల్పం ॥

ఓం ॥ మమోపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వరి ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే శ్రీ పరమేశ్వరికాజ్ఞ ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేతవరాహ~కల్పే, వైవస్వత~మన్వంతరే, అష్టావింశతితమే, కలియుగే~ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరో~ర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే, కృష్ణా~గోదావర్యోర్మధ్య ప్రదేశే సమస్తాలనృత శోభన గృహే సమస్త దేవతా హరి హర బ్రాహ్మణ గురుచరణౌ శ్రీ పరమేశ్వర సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక ప్రభవాది షష్ఠి సంవత్సరాణాం మధ్యే చాంద్రమానేన శుభ నామ సంవత్సరే దక్షిణ ఆయనే. వర్ష ఋతౌ భాద్రపద మాసే శుక్ల పక్షే చవితీ తిథౌ శుభ (భాను/ఇందు/భౌమ/సౌమ్య/బృహస్పతి/భృగు/స్థిర) వాసరే శుభ నక్షత్రే శుభ యోగే శుభ కరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శ్రీమాన్ శ్రీ_____ (మీ గోత్రం) గోత్రోద్భవస్య _____ (పేరు) నామధేయస్య, ధర్మపత్నీ _____ (పేరు), పుత్రో _____ నామ్నాం, పుత్రిక _____ నామ్నాం, సమేతస్య అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థైర్య ధైర్య విజయ ఆయురారోగ్య~ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫల~పురుషార్థ సిద్ధ్యర్థం, ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం సత్సన్తాన సౌభాగ్య శుభ ఫలావాప్యర్థం పరమేశ్వర శ్రీ సిద్ధి, బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక దేవతా ప్రీత్యర్థం యావచ్ఛక్తి ధ్యానా వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే (అని అనామికతో కలశములోని నీటిని తాకవలెను) (అక్షతలు నీళ్ళతో పళ్ళెములో వదలవలెను.) — తదంగత్వేన కలశారాధనం కరిష్యే ॥

॥ కలశపూజ ॥

కలశం గంధ పుష్పాక్షతైరభ్యర్చ్య ।
తస్యోపరి హస్తం నిధాయ ।

(కలశంలో గంధం, పుష్పాలు, అక్షతలు వుంచి
దానిని చేతితో తాకుతూ ఈ మంత్రం చదవాలి)

కలశస్యముఖేవిష్ణుః కంఠే రుద్ర సమాశ్రితః
మూలే తత్రస్థితో బ్రహ్మా, మధ్యే మాతృగణాస్మృతాః,
కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదో హ్యధర్వణః

అంగైశ్చసహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః ॥
ఆయాంతు దేవపూజార్థం దురితక్షయకారకాః

(మన వద్ద వున్న నీటిపాత్ర చుట్టూ గంధం రాసి బొట్లు పెట్టి అందులో తమలపాకు వుంచుకోవాలి. ఈ శ్లోకం చదువుతూ ఆకును నీటిలో సవ్య పద్ధతిలో తిప్పాలి)

శ్లో ॥ గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ
నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు ॥
కలశోదకేన పూజాద్రవ్యాణి దేవం ఆత్మానంచ సంప్రోక్ష్య

తమలపాకుతో కలశంలోని నీటిని పూజాద్రవ్యముల మీద, దైవము మీద, తమమీద కొద్దిగా చిలకరించుకోవాలి. అనంతరం పసుపు గణపతిని పూజించాలి.

॥ విఘ్నేశ్వర పూజ ॥

గణానాంత్వాం గణపతిగ్ం హవామహే,
కవిం కవీనా ముపమశ్రవస్తమం
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణ్యస్పత్యాఃం
ఆనశృణ్వన్నూతిభి స్సీద సాదనం ॥
శ్రీ మహాగణాధిపతయే నమః ॥
ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే (మధ్య వేలితో నీటిని తాకాలి)

॥ ధ్యానం ॥

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే

అనే శ్లోకం చదువుతూ పూలూ అక్షతలూ కలిపి పసుపు గణపతి పాదాల చెంత ఉంచాలి. పూజను దేవుని పాదాల వద్ద మాత్రమే చేయాలి. శిరసుపైన పూలు కానీ అక్షతలు కానీ చల్లరాదు.

ధ్యాయామి	ధ్యానం సమర్పయామి ॥
ఆవాహయామి	ఆసనం సమర్పయామి ॥
పాదయోః	పాద్యం సమర్పయామి ॥
హస్తయోః	అర్ఘ్యం సమర్పయామి ॥
ముఖే శుద్ధ	ఆచమనీయం సమర్పయామి॥

అని చెబుతూ ఉద్ధరిణతో నీటిని పసుపు గణపతికి చూపించి
ఆ నీటిని చిన్న పళ్ళెం లేదా పాత్రలో వేయాలి.

(పసుపు గణపతిని గంధం, అక్ష తలు, పసుపు, కుంకుమ, పూలతో పూజించాలి. అగరువత్తులు వెలిగించి, బెల్లం లేదా పండు నైవేద్యం పెట్టి షోడశోపచార పూజ చేయాలి.)

యధాభాగం గుడం నివేదయామి ॥
శ్రీ మహాగణాధిపతి స్సుప్రసన్నో, సుప్రీతో, వరదోభవతు ॥
శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసాగృహ్లామి ॥

అంటూ పూజచేసిన అక్షతలు రెండు తీసుకొని తలపై ఉంచుకోవాలి.
శ్రీ మహాగణాధిపతియే నమః యథాస్థానం ప్రవేశయామి
శోభనార్థే క్షేమాయ పునరాగమనాయచ

అంటూ పసుపు గణపతిని కొద్దిగా తూర్పు వైపుకు కదిలించి.
అక్షతలు వేసి నమస్కారం చేయాలి.

మరల ఆచమనం మళ్ళీ చేయాలి.
మరియు సంకల్పం కూడా చెప్పుకోవాలి.
(క్రింద చెప్పిన విధంగా చేయండి)

ఇప్పుడు ఇంకొక చెంబులో నీరు తీసుకోవాలి.
పసుపు గణపతి కోసం వాడిన చెంబు, నీరు ప్రక్కన పెట్టివేయాలి.

(నమస్కరించుకుని ఆచమనం చేయాలి. ఎడమచేతితో ఉద్ధరిణ పట్టుకుని, నీటి పాత్ర నుంచి మూడుసార్లు నీటిని కుడి చేతిలో వేసుకుంటూ

ఓమ్ కేశవాయ స్వాహా

ఓమ్ నారాయణాయ స్వాహా

ఓమ్ మాధవాయ స్వాహా

అని చెపుతూ నీటిని తాగాలి.
హస్తం ప్రక్షాళ్య అంటూ ఉద్ధరిణతో నీటిని తీసుకుని చేతిని కడుక్కోవాలి.)

ఓమ్ గోవిందాయ నమః	ఓమ్ పద్మనాభాయ నమః	ఓమ్ అధోక్షజాయ నమః
ఓమ్ విష్ణవే నమః	ఓమ్ దామోదరాయ నమః	ఓమ్ నారసింహాయ నమః
ఓమ్ మధుసూదనాయ నమః	ఓమ్ సంకర్షణాయ నమః	ఓమ్ అచ్యుతాయ నమః

ఓమ్ త్రివిక్రమాయ నమః ఓమ్ వాసుదేవాయ నమః ఓమ్ జనార్దనాయ నమః
ఓమ్ వామనాయ నమః ఓమ్ ప్రద్యుమ్నాయ నమః ఓమ్ ఉపేంద్రాయ నమః
ఓమ్ శ్రీధరాయ నమః ఓమ్ అనిరుద్ధాయ నమః ఓమ్ హరయే నమః
ఓమ్ హృషీకేశాయ నమః ఓమ్ పురుషోత్త మాయ నమః ఓమ్ శ్రీకృష్ణాయ నమః

॥ ప్రాణాయామం ॥

(ప్రాణాయామం చేయాలి. నాసిక ఎడమ రంధ్రం నుంచి గాలి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఉచ్చరించాలి)

ఓం భూర్భువస్సువః దైవీ గాయత్రీ ఛందః. ప్రాణాయామే వినియోగః ।

ఓం భూః, ఓం భువః, ఓం సువః,
ఓం మహః, ఓం జనః ఓం తపః
ఓం సత్యం, ఓం తత్స వితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్.
ఓ మాపో జ్యోతీ రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్.

(దీపారాధన వెలిగించి ఈ విధంగా సంకల్పము చెప్పుకోవాలి)

॥ సంకల్పం ॥

ఓం ॥ మమోపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వరి ముద్దిశ్య శ్రీ పరమేశ్వరి ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే శ్రీ పరమేశ్వరికాజ్ఞ ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేతవరాహ~కల్పే, వైవస్వత~మన్వంతరే, అష్టావింశతితమే, కలియుగే~ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖణ్డే, మేరో~ర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే, కృష్ణా~గోదావర్యోర్మధ్య ప్రదేశే శోభన గృహే సమస్త దేవతా హరి హర బ్రాహ్మణ గురుచరణా శ్రీ పరమేశ్వరి సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే చాంద్రమానేన శుభ నామ సంవత్సరే (ఉత్తర (Jan to June) / దక్షిణ (Jul-Dec)) అయనే. (వసంత (చైత్రం & వైశాఖం) / గ్రీష్మ (జ్యేష్ఠం & ఆషాఢం) / వర్ష (శ్రావణం & భాద్రపదం) / శరత్ (ఆశ్వయుజం & కార్తీకం) / హేమంత (మార్గశిరం & పుష్యం) / శిశిర(మాఘం & ఫాల్గుణం)) ఋతౌ శుభ మాసే (శుక్ల/కృష్ణ) పక్షే శుభ తిథౌ శుభ (భాను/ఇందు/భౌమ/సౌమ్య/బృహస్పతి/భృగు/స్థిర) వాసరే శుభ నక్షత్రే శుభ యోగే శుభ కరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం

శ్రీమాన్ శ్రీతక్షమహర్షి (మీ గోత్రం) గోత్రోద్భవస్య కృష్ణ ప్రసాద్ (పేరు) నామధేయస్య, ధర్మపత్నీ హేమాదేవి (పేరు), పుత్రో శ్రీశేషసాయి నామ్నాం, పుత్రిక సోమశ్రీ లలితా మహా త్రిపుర సుందరి నామ్నాం, పితా శ్రీసాంబయ్య నామ్నాం, మాతా శ్రీనర్సుబాయి నామ్నాం, సమేతస్య అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థైర్య ధైర్య విజయ ఆయురారోగ్య~ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫల~పురుషార్థ సిద్ధ్యర్థం, ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం సత్సన్తాన సౌభాగ్య శుభ ఫలావాప్యర్థం పరమేశ్వరి శతాక్షరి శ్రీ స్వర్ణాకర్షణ మహాలక్ష్మి స్వరూప లలితా పరాభట్టారికా దేవతా ప్రీత్యర్థం యావచ్ఛక్తి ధ్యానా వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే (అని అనామికతో కలశములోని నీటిని తాకవలెను) (అక్షతలు నీళ్ళతో పళ్ళెములో వదలవలెను.) — తదంగత్వేన కలశారాధానం కరిష్యే ॥

॥ కలశపూజ ॥

కలశం గంధ పుష్పాక్షతైరభ్యర్చ్య ।
తస్యోపరి హస్తం నిధాయ ।
(కలశంలో గంధం, పుష్పాలు, అక్షతలు వుంచి
దానిని చేతితో తాకుతూ ఈ మంత్రం చదవాలి)

కలశస్యముఖేవిష్ణుః కంఠే రుద్ర సమాశ్రితః
మూలే తత్రస్థితో బ్రహ్మా, మధ్యే మాతృగణాస్మృతాః,
కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదో హ్యధర్వణః
అంగైశ్చసహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః ॥
ఆయాంతు దేవపూజార్థం దురితక్షయకారకాః

(మన వద్ద వున్న నీటిపాత్ర చుట్టూ గంధం రాసి బొట్లు పెట్టి అందులో తమలపాకు వుంచుకోవాలి. ఈ శ్లోకం చదువుతూ ఆకును నీటిలో సవ్య పద్ధతిలో తిప్పాలి)

శ్లో ॥ గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ
నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు ॥
కలశోదకేన పూజాద్రవ్యాణి దేవం ఆత్మానంచ సంప్రోక్ష్య

తమలపాకుతో కలశంలోని నీటిని పూజాద్రవ్యముల మీద, దైవము మీద, తమమీద కొద్దిగా చిలకరించుకోవాలి. అనంతరం పసుపు గణపతిని పూజించాలి.

అథ శ్రీ వరసిద్ధి వినాయక పూజాం కరిష్యే.

తదంగ ప్రాణ ప్రతిష్టాపనం కరిష్యే
అంటూ కుడిచేతి మధ్య వేలితో నీటిని తాకాలి.

॥శ్రీ వరసిద్ధి వినాయక ప్రాణప్రతిష్ఠ ॥

(విగ్రహంపై పువ్వుతో కొంచెం పంచామృతాలను చిలకరించి)

॥ ప్రతిష్ఠాపనం ॥

ఓం అసునీతేపునరస్యాను చక్షుః, పునః ప్రాణ మిహనో~ధేహిభోగం,
జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరంతం, అనుమతే మృడయా~న స్వస్తి
అమృతంవై ప్రాణా అమృత మాపః ప్రాణా నేవ యధాస్థాన ముపహ్వాయతే
(గణపతిపై అక్షతలు చల్లుతూ —)

ఓం శ్రీ మహాగణపతి యంత్రస్య ప్రాణాః ఇహ ప్రాణాః
ఓం శ్రీ మహాగణపతి యంత్రస్య జీవా ఇహ స్థితః
ఓం శ్రీ మహాగణపతి యంత్రస్య సర్వేంద్రియాణి
ఓం శ్రీ మహాగణపతి యంత్రస్య వాక్ మనశ్చక్షుః శోత్ర జిహ్వా ఘ్రాణా ఇహైదాగత్య

అస్మిన్ చక్రే సుఖం చిరం తిష్టంతు స్వాహాః
అవాహితోభవ, స్థాపితా భవ, సుప్రసన్నా భవ,
వరదా భవ, స్థిరాసనం కురు

ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం -
ఇత్యాద్యేన ప్రాణ ప్రతిష్టాపనం కృత్వా,
నమస్కృత్వా (నమస్కారం చేస్తూ)
ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః,

శ్లో ॥ స్వామిన్ సర్వజగన్నాథ యావత్పూజావసానకం
తావత్వం ప్రీతిభావేన బింబేస్మిన్ సన్నిధిం కురు ॥
అవాహితోభవ, స్థాపితోభవ, సుప్రసన్నోభవ, అవకుంఠితోభవ, వరదోభవ, ప్రసీద, ప్రసీద,
ప్రసీద (అంటూ వినాయకుడి విగ్రహం పాదాల వద్ద అక్షతలు లేక పూలు వేయాలి)

॥ షోడశోపచార పూజ ॥

భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణమ్
విఘ్నాంధకార భాస్వంతం విఘ్నరాజమహం భజే ॥

ఏకదంతం శూర్పకర్ణం గజవక్రం చతుర్భుజం
పాశాంకుశధరం దేవం ధ్యాయే త్సిద్ధి వినాయకమ్ ॥
ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం
భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయేత్తం విఘ్ననాయకం ॥
ధ్యాయే ద్గజాననం దేవం తప్తకాంచన సన్నిభం
చతుర్భుజం మహాకాయం సర్వాభరణ భూషితం ॥

శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః ధ్యాయామి ॥
(వినాయకుడి విగ్రహం పాదాల వద్ద పూలు, అక్షతలు వేసి నమస్కరించాలి)

॥ ఆవాహన ॥

అత్రాగచ్ఛ జగద్వన్ద్య సురరాజార్చితేశ్వర
అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భ సముద్భవ ॥
ఆవాహయామి ॥ (మరల అక్షతలు వేయాలి)

॥ ఆసనం ॥

మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్నైర్విరాజితమ
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్
ఆసనం సమర్పయామి ॥ (అక్షతలు లేదా పూలు వేయాలి)

॥ అర్ఘ్యం ॥

గౌరీపుత్ర నమస్తేస్తు శంకరప్రియనందన
గృహాణార్ఘ్యం మయాదత్తం గన్ధపుష్పాక్షతైర్యుతమ్
అర్ఘ్యం సమర్పయామి ॥
(ఉద్ధరిణతో నీరును స్వామికి చూపించి పక్కన వుంచుకున్న పాత్రలో వేయాలి)

॥ పాద్యం ॥

గజవక్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక
భక్త్యాపాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన

పాద్యం సమర్పయామి ॥
(మరలా కొంచె నీటిని స్వామికి చూపు స్వామి పాదాల ముందుంచాలి)

॥ ఆచమనీయం ॥

అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత
గృహాణాచమనందేవ తుభ్యందత్తం మయా ప్రభో

ఆచమనీయం సమర్పయామి ॥
(కొంచె నీటిని స్వామికి చూపించు పాత్రలో వేయాలి)

॥ మధుపర్కం ॥

దధిక్షీరసమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితమ్
మధుపర్కం గృహాణేదం గజవక్త నమోస్తుతే

మధుపర్కం సమర్పయామి ॥
(స్వామికి మధుపర్కాన్ని సమర్పించాలి.)

॥ స్నానం ॥

పంచామృతైర్దేవ గృహాణ గణనాయక
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణగణపూజిత

పంచామృత స్నానం సమర్పయామి ॥

(అవుపాలు, పెరుగు, నెయ్యి, పంచదార, తేనెలు కలిపి స్వామి విగ్రహంపై చల్లాలి.
కొబ్బరికాయ కొట్టి ఆ నీటిని స్వామిపై చల్లాలి)

గంగాది సర్వ తీర్థేభ్యః ఆహృతై రమలైర్జలై:
స్నానం కురుష్వ భగవన్నుమాపుత్ర నమోస్తుతే

శుద్ధోదక స్నానం సమర్పయామి ॥
(కొంచెం నీటిని స్వామిపై చల్లాలి)

॥ వస్త్రయుగ్మం ॥

రక్తవస్త్రద్వయంచారు దేవయోగ్యంచ మంగళం
శుభప్రద గృహాణత్వం లమ్బోదర హరాత్మజ

వస్త్రయుగ్మం సమర్పయామి ॥

(స్వామికి వస్త్రాలు లేదా ఇంట్లో పూజ చేసుకొనేట్లయితే పత్తికి పసుపు,
కుంకుమ రాసి దానిని వస్త్రంగా ఇవ్వవచ్చు)

॥ యజ్ఞోపవీతం ॥

రాజితం బ్రహ్మసూత్రంచ కాంచనం చోత్తరీయకమ్
గృహాణదేవ సర్వజ్ఞ భక్తానామిష్టదాయక
ఉపవీతం సమర్పయామి ॥
(యజ్ఞోపవీతాన్ని సమర్పించాలి)

॥ గంధం ॥

చందనాగరు కర్పూర కస్తూరీ కుంకుమాన్వితం
విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్
గంధం సమర్పయామి ॥
(కొంచెం గంధాన్ని స్వామికి అలంకరించాలి)

॥ అక్షతలు ॥

అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్
శుభాన్ గృహాణ పరమానంద శంభుపుత్ర నమోస్తుతే
అక్షతాన్ సమర్పయామి ॥
(స్వామికి అక్షతలు సమర్పించాలి)

॥ పుష్పాలు ॥

సుగన్ధాని చ పుష్పాణి జాతీకుంద ముఖాని చ
యేకవింశతి పత్రాణి, సంగృహాణ నమోస్తుతే
పుష్పాణి పూజయామి ॥
(స్వామిని పూలతో పూజించాలి)

॥ అథ అంగపూజ ॥

ఓం గణేశాయ నమః	పాదౌపూజయామి
ఓం ఏకదంతాయ నమః	గుల్ఫౌపూజయామి
ఓం శూర్పకర్ణాయ నమః	జానునీ పూజ యామి
ఓం విఘ్నరాజాయ నమః	జంఘే పూజయామి

ఓం ఆఖువాహనాయ నమః	ఊరూం పూజయామి
ఓం హేరంబాయ నమః	కటిం పూజయామి
ఓం లంబోదరాయ నమః	ఉదరం పూజయామి
ఓం గణనాథాయ నమః	నాభిం పూజయామి
ఓం గణేశాయ నమః	హృదయం పూజయామి
ఓం స్థూలకంఠాయ నమః	కంఠం పూజయామి
ఓం స్కందాగ్రజాయ నమః	స్కందౌ పూజయామి
ఓం పాశహస్తాయ నమః	హస్తౌ పూజయామి
ఓం గజవక్రాయ నమః	వక్రం పూజయామి
ఓం విఘ్నహంత్రే నమః	నేత్రే పూజయామి
ఓం శూర్పకర్ణాయ నమః	కర్ణౌ పూజయామి
ఓం ఫాలచంద్రాయ నమః	లలాటం పూజయామి
ఓం సర్వేశ్వరాయ నమః	శిరః పూజయామి
ఓం విఘ్నరాజాయ నమః	సర్వాణ్యంగాని పూజయామి

॥ అథ ఏకవింశతి పత్ర పూజ ॥

(ఒక్కొక్క నామం చదువుతూ బ్రాకెట్ లో పేర్కొన్న పత్రాలు తీసుకొని స్వామిని పూజించాలి.)

ఓం సుముఖాయ నమః	మాచీపత్రం పూజయామి (మాచిపత్రి)
ఓం గణాధిపాయ నమః	బృహతీపత్రం పూజయామి (వాకుడాకు)
ఓం ఉమాపుత్రాయ నమః	బిల్వపత్రం పూజయామి (మారేడు)
ఓం గజాననాయ నమః	దూర్వాయుగ్మం పూజయామి (గరికె)
ఓం హరసూనవే నమః	దత్తూరపత్రం పూజయామి (ఉమ్మెత్త)
ఓం లంబోదరాయ నమః	బదరీపత్రం పూజయామి (రేగి)
ఓం గుహాగ్రజాయ నమః	అపామార్గ పత్రం పూజయామి (ఉత్తరేణు)
ఓం గజకర్ణాయ నమః	తులసీపత్రం పూజయామి (తులసి)
ఓం ఏకదంతాయ నమః	చూతపత్రం పూజయామి (మామిడి)
ఓం వికటాయ నమః	కరవీరపత్రం పూజయామి (గన్నేరు)
ఓం భిన్నదంతాయ నమః	విష్ణుక్రాంతపత్రం పూజయామి (విష్ణుక్రాంతం)

ఓం వటవే నమః	దాడిమీపత్రం పూజయామి (దానిమ్మ)
ఓం సర్వేశ్వరాయ నమః	దేవదారుపత్రం పూజయామి (దేవదారు)
ఓం ఫాలచంద్రాయ నమః	మరువకపత్రం పూజయామి (మరువం)
ఓం హేరంబాయ నమః	సింధువారపత్రం పూజయామి (వావిలి)
ఓం శూర్పకర్ణాయ నమః	జాజీపత్రం పూజయామి (జాజి)
ఓం సురాగ్రజాయ నమః	గండకీపత్రం పూజయామి (గండకీ)
ఓం ఇభవక్త్రాయ నమః	శమీపత్రం పూజయామి (జమ్మి)
ఓం వినాయకాయ నమః	అశ్వత్థపత్రం పూజయామి (రావి)
ఓం సురసేవితాయ నమః	అర్జునపత్రం పూజయామి (మద్ది)
ఓం కపిలాయ నమః	అర్కపత్రం పూజయామి (తెల్లజిల్లేడు)
ఓం శ్రీ గణేశ్వరాయ నమః	ఏకవింశతిపత్రాణి పూజయామి

॥ దూర్వాయుగ్మ పూజ ॥

(క్రింది మంత్రాలకు గరికతో పూజ చేయవలెను)

ఓం గణాధిపాయ నమః	దూర్వాయుగ్మేన పూజయామి
ఓం ఉమాపుత్రాయ నమః	దూర్వాయుగ్మేన పూజయామి
ఓం అఖువాహనాయ నమః	దూర్వాయుగ్మేన పూజయామి
ఓం ఈశపుత్రాయ నమః	దూర్వాయుగ్మేన పూజయామి
ఓం సర్వసిద్ధి ప్రదాయ నమః	దూర్వాయుగ్మేన పూజయామి
ఓం ఇభవక్త్రాయ నమః	దూర్వాయుగ్మేన పూజయామి
ఓం మూషిక వాహనాయ నమః	దూర్వాయుగ్మేన పూజయామి
ఓం కుమార గురవే నమః	దూర్వాయుగ్మేన పూజయామి

శ్రీ వినాయక అష్టోత్తరశతనామాలు చదువుతూ
స్వామికి పూలతో లేదా అక్షతలతో ఇంకా, రకరకాల పత్రితో పూజ చేయాలి.)

॥ గణేశ అష్టోత్తర శత నామావళి ॥

ఓం గజాననాయ నమః	ఓం వాక్పతయే నమః	ఓం కామినే నమః
ఓం గణాధ్యక్షాయ నమః	ఓం శృంగారిణే నమః	ఓం కపిత్థవనప్రియాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః	ఓం ఆశ్రిత వత్సలాయ నమః	ఓం బ్రహ్మచారిణే నమః
ఓం వినాయకాయ నమః	ఓం శివప్రియాయ నమః	ఓం బ్రహ్మరూపిణే నమః (౭౦)

ఓం ద్వైమాతురాయ నమః
ఓం ద్విముఖాయ నమః
ఓం ప్రముఖాయ నమః
ఓం సుముఖాయ నమః
ఓం కృతినే నమః
ఓం సుప్రదీపాయ నమః (10)
ఓం సుఖనిధయే నమః
ఓం సురాధ్యక్షాయ నమః
ఓం సురారిఘ్నాయ నమః
ఓం మహాగణపతయే నమః
ఓం మాన్యాయ నమః
ఓం మహాకాలాయ నమః
ఓం మహాబలాయ నమః
ఓం హేరంబాయ నమః
ఓం లంబజఠరాయ నమః
ఓం హ్రస్వగ్రీవాయ నమః (20)
ఓం మహోదరాయ నమః
ఓం మదోత్కటాయ నమః
ఓం మహావీరాయ నమః
ఓం మంత్రిణే నమః
ఓం మంగళ స్వరాయ నమః
ఓం ప్రమధాయ నమః
ఓం ప్రథమాయ నమః
ఓం ప్రాజ్ఞాయ నమః
ఓం విఘ్నకర్త్రే నమః
ఓం విఘ్నహంత్రే నమః (30)
ఓం విశ్వనేత్రే నమః
ఓం విరాట్పతయే నమః
ఓం శ్రీపతయే నమః
ఓం శీఘ్రకారిణే నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం బలాయ నమః (40)
ఓం బలోత్థితాయ నమః
ఓం భవాత్మజాయ నమః
ఓం పురాణ పురుషాయ నమః
ఓం పూష్ణే నమః
ఓం పుష్కరోత్షిప్త వారిణే నమః
ఓం అగ్రగణ్యాయ నమః
ఓం అగ్రపూజ్యాయ నమః
ఓం అగ్రగామినే నమః
ఓం మంత్రకృతే నమః
ఓం చామీకర ప్రభాయ నమః (50)
ఓం సర్వాయ నమః
ఓం సర్వోపాస్యాయ నమః
ఓం సర్వ కర్త్రే నమః
ఓం సర్వనేత్రే నమః
ఓం సర్వసిద్ధి ప్రదాయ నమః
ఓం సర్వ సిద్ధయే నమః
ఓం పంచహస్తాయ నమః
ఓం పార్వతీనందనాయ నమః
ఓం ప్రభవే నమః
ఓం కుమార గురవే నమః (60)
ఓం అక్షోభ్యాయ నమః
ఓం కుంజరాసుర భంజనాయ నమః
ఓం ప్రమోదాయ నమః
ఓం మోదకప్రియాయ నమః
ఓం కాంతిమతే నమః
ఓం ధృతిమతే నమః
ఓం బ్రహ్మవిద్యాది దానభువే నమః
ఓం జిష్ణవే నమః
ఓం విష్ణుప్రియాయ నమః
ఓం భక్త జీవితాయ నమః
ఓం జిత మన్మథాయ నమః
ఓం ఐశ్వర్య కారణాయ నమః
ఓం జ్యాయసే నమః
ఓం యక్షకిన్నెర సేవితాయ నమః
ఓం గంగా సుతాయ నమః
ఓం గణాధీశాయ నమః (80)
ఓం గంభీర నినదాయ నమః
ఓం వటవే నమః
ఓం అభీష్ట వరదాయినే నమః
ఓం జ్యోతిషే నమః
ఓం భక్త నిధయే నమః
ఓం భావగమ్యాయ నమః
ఓం మంగళ ప్రదాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం అప్రాకృత పరాక్రమాయ నమః
ఓం సత్యధర్మిణే నమః (90)
ఓం సఖయే నమః
ఓం సరసాంబు నిధయే నమః
ఓం మహేశాయ నమః
ఓం దివ్యాంగాయ నమః
ఓం మణికింకిణీ మేఖలాయ నమః
ఓం సమస్తదేవతా మూర్తయే నమః
ఓం సహిష్ణవే నమః
ఓం సతతోత్థితాయ నమః
ఓం విఘాత కారిణే నమః

ఓం విశ్వగ్దృశే నమః (100) ఓం ఉన్మత్త వేషాయ నమః ఓం సర్వేశ్వర్యప్రదాయ నమః
ఓం విశ్వరక్షాకృతే నమః ఓం అపరాజితే నమః ఓం ఆక్రాంత చిదచిత్ప్రభవే నమః
ఓం కళ్యాణ గురవే నమః ఓం సమస్త జగదాధారాయ నమః ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః (108)

॥ ధూపం ॥

శ్లో ॥ దశాంగం గుగ్గులో పేతం సుగన్ధిం సుమనోహరమ్
ఉమాసుత నమస్తుభ్యం గృహాణవరదోభవ

ధూపమాఘ్రాపయామి ॥
(అగరువత్తి వెలిగించి ఆ ధూపాన్ని స్వామికి చూపించ
పక్కన వున్న స్టాండులో కాని, అరటిపండుకు కానీ గుచ్చాలి.)

॥ దీపం ॥

సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా ద్యోతితం మయా
గృహాణ మంగళం దీపం ఈశపుత్ర నమోస్తుతే

దీపం దర్శయామి ॥ (దీపాన్ని స్వామికి చూపించాలి)

॥ నైవేద్యం ॥

నైవేద్యం (కొబ్బరికాయలు ఇంకా వుంటే వాటిని తలా ఒకటి కొట్టి నైవేద్యం పెట్టాలి. అంతకు ముందు స్నానం సమయంలో కొట్టిన కొబ్బరికాయను, పిండి వంటలు, పానకం, వడపప్పు, కుడుములు, ఉండ్రాళ్ళు, అరటిపండ్లు మొదలైన వాటిని స్వామి ముందుంచాలి)

సుగంధాన్ సుకృతాం శ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్,
నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్యైః ప్రకల్పితాన్ ॥
భక్ష్యం, భోజ్యంచ లేహ్యంచ చోష్యం పానీయ మేవచ
ఇదం గృహాణ నైవేద్యం మయాదత్తం వినాయక

మహానైవేద్యం సమర్పయామి ॥

మీరు తయారు చేసుకున్న నైవేద్యాలన్నీ స్వామివారి ముందు పెట్టి నివేదన చేయాలి.
ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం,
భర్గోదేవస్య ధీమహి ధియోయోనఃప్రచోదయాత్ గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ నీటిని
నివేదనచేసి చుట్టూ జల్లుతూ . . . .

సత్యం త్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతో పస్తరణమసి---
ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓంవ్యానాయస్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణ్యే స్వాహా నైవేద్యం సమర్పయామి, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి
నివేదనము చేసి నీటిని వదలవలెను.

॥ తాంబూలం ॥

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతమ్,
కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్

తాంబూలం సమర్పయామి।

(తమలపాకులు, వక్క, పండు, దక్షిణతో కూడిన తాంబూలాన్ని వినాయకుడి విగ్రహం ముందు వుంచి నమస్కరించాలి.)

॥ నీరాజనం ॥

సదానందద విఘ్నేశ పుష్కలాని ధనాని చ,
భూమ్యాం స్థితాని భగవన్ స్వీకురుష్వ వినాయక

సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి ॥

ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూరశకలైస్తథా
నీరాజనం మయాదత్తం గృహాణవరదోభవ

నీరాజనం సమర్పయామి ॥
(కర్పూరం వెలిగించి స్వామికి హారతి ఇచ్చి,
ఆ తరువాత హారతి పాత్రపై కొంచె నీటిని ఉంచి కళ్ళకు అద్దుకోవాలి)

॥ మంత్రపుష్పం ॥

(పుష్పం, అక్షతలు తీసుకొని నిలుచొని ఈ శ్లోకాన్ని పఠించాలి)

సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణికః
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపా
ధూమకేతుః గణాధ్యక్షో ఫాలచంద్రో గజాననః
వక్రతుండః మహాకాయ కోటిసూర్య సమప్రభ

అవిఘ్నం కురుమే దేవా సర్వకార్యేషు సర్వదా (అక్షతలు, పూలు స్వామి పాదాల వద్ద వుంచాలి)

॥ ప్రదక్షిణ ॥

యానికానిచ పాపాని జన్మాన్తరకృతానిచ ।
తాని తాని ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదే పదే ॥
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసమ్భవః ।
త్రాహిమాం కృపయా దేవ శరణాగత వత్సల ॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్కారుణ్య భావేన రక్షరక్ష గణాధిప ॥
ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి ॥

(ప్రదక్షిణ చేసి నమస్కరించాలి. సాషాంగ ప్రణామం చేయడం సంప్రదాయం)
ఆ తరువాత మరలా కూర్చొని, కొన్ని అక్షతలు చేతిలోకి తీసుకోవాలి.

కొంచే నీటిని అక్షతలపై వేసుకొని ఈ శ్లోకం చెప్పుకోవాలి.
యస్యస్మృత్యాచ నామోక్త్య తపః పూజా క్రియాదిషు
న్యూనం సంపూర్ణం తాం యాతి సద్యో వందే తం గణాధిపం

మంత్రహీనం క్రియాహీనం శక్తి హీనం మహాప్రభో
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥

అనయా ధ్యానమావాహనాది షోడషోపచార పూజయాచ, అష్టోత్తర నామార్చనయాచ, అవసర, మహా నివేదన యాచ భగవాన్ సర్వాత్మకః సర్వం శ్రీ మహాగణాధిపతి దేవతార్పణమస్తు. శ్రీ మహాగణాధిపతి దేవతా సుప్రీతో సుప్రసన్నో వరదో భవతు అంటూ అక్షతలు, నీటిని పళ్ళెంలో వదలాలి.

॥ ఉద్వాసన ॥

యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః తాని ధర్మాని ప్రథమాన్యాసన్
తే హనాకం మహిమానః సచంతే యత్రపూర్వే సాధ్యా సంతి దేవాః

శ్రీ మహాగణాధిపతయే నమః యథాస్థానం ప్రవేశయామి..
శోభనార్థం పునరాగమనాయచ.

అనే మంత్రం చదువుతూ విఘ్నాధిపతిని ఈశాన్యం దిశగా కదిలించి స్వామివారికి ఉద్వాసన చెప్పుకోవాలి.

(నిత్యపూజ చేసి చవితి నుంచి 3, 5, 7, 9, 11 రోజుల్లో నిమజ్జనం చేసేవారు ఆ రోజున ఈ మంత్రం పఠించి ఉద్యాపన చెప్పుకోవాలి.)

అకాల మృత్యుహరణం సర్వవ్యాధి నివారణం
సమస్త పాపక్షయ కరం శ్రీ మహాగణపతి పాదోదకం పావనం శుభం

అంటూ పంచామృతాలు, కొబ్బరి నీళ్ళను కలిపి తీర్థంగా తీసుకోవాలి.
అనంతరం పూజ చేసిన అక్షతలను పిల్లల శిరస్సుపై వుంచాలి.
పెద్దలు కూడా ఆ అక్షతలు శిరసుపై ధరించాలి.

॥ వినాయక వ్రత కథ ॥

సూత మహాముని, శౌనకుడు మొదలైన మునులకు విఘ్నేశ్వరుడు పుట్టిన విధానం, ఆరోజు చంద్రుడిని ఎందుకు చూడకూడదు అనే విషయాలను వివరించటం మొదలు పెట్టాడు.

ఒకప్పుడు గజ (ఏనుగు) రూపంలో వున్న గజాసురుడు అనే రాక్షస రాజు పరమ మహేశ్వరుని గురించి తీవ్ర తపస్సు చేయటం ప్రారంభించాడు. అతని తపస్సుకు మెచ్చిన మహేశ్వరుడు ప్రత్యక్షమై ఏదైనా వరం కోరుకోమన్నాడు.

అప్పుడు గజాసురుడు "స్వామీ, మీరు ఎప్పుడూ నా ఉదరం లోపలే వుండేలా" వరమివ్వమని కోరుకున్నాడు. అప్పుడు మహేశ్వరుడు అతని కోరికను మన్నించి గజాసురుడి పొట్ట లోపలికి ప్రవేశించి అక్కడే వుండటం మొదలు పెట్టాడు.

ఇదిలా వుంటే, కైలాసంలో వున్న పార్వతీదేవి భర్త గురించి తెలియక, అన్ని చోట్లా వెతుకుతూ కొంతకాలానికి మహేశ్వరుడు గజాసురుడి పొట్టలో వున్నాడని తెలుసుకుంది. కానీ, మహేశ్వరుడిని ఏ విధంగా బయటకు రప్పించాలో తెలియక ఎంతో బాధపడి, చివరికి విష్ణుమూర్తిని ప్రార్థించి, తన భర్త విషయం చెప్పింది.

"ఓ మహానుభావా, పూర్వం భస్మాసురుని బారినుంచి నా భర్తని కాపాడి నాకు ఇచ్చావు. ఇప్పుడు కూడా ఏదన్నా ఉపాయం ఆలోచించు" అని కన్నీళ్ళు కార్చింది. విష్ణుమూర్తి పార్వతీ దేవిని ఓదార్చి పంపేశాడు. అప్పుడు శ్రీహరి బ్రహ్మ మొదలైన దేవతలను పిలిచి గజాసురుని నుండి మహేశ్వరుడిని కాపాడేందుకు గంగిరెద్దులను ఆడించేవాళ్ళుగా వెళ్ళటమే సరైనది అని నిర్ణయించుకున్నారు.

మహేశ్వరుడు వాహనం నందిని ఒక గంగిరెద్దుగా చేసి, బ్రహ్మ మొదలైన దేవతల చేత తల కొక వాయిద్యం ఇచ్చాడు. తాను చిరు గంటలు, సన్నాయి

తీసుకుని గజాసురుడు వుండే గజాసురపురం దగ్గరకు వెళ్ళాడు. అక్కడ గజాసురుడి ఎదురుగా చక్కగా నందిని ఆడించాడు. ఆ గంగిరెద్దు ఆట చూచిన గజాసురుడు ఆనందం పొంది, "మీకు ఏం కావాలో కోరుకోండి. నేను ఇస్తాను" అని చెప్పాడు. అప్పుడు శ్రీహరి "ఇది మహేశ్వరుడి వాహనం నంది. మహేశ్వరుడిని వెదికేందుకే వచ్చింది కాబట్టి నీ ఉదరంలో ఉన్న మహేశ్వరుడిని ఇవ్వు" అని కోరాడు.

ఆ మాటలకు నిర్ఘాంతపడిన గజాసురుడు గంగిరెద్దులను ఆడించేందుకు వచ్చిన వాడు రాక్షసాంతకుడు శ్రీహరి అని తెలుసుకుని, తనకు చావు తప్పదని అర్ధం చేసుకున్నాడు.

అపుడు తన పొట్టలోపల వున్న మహేశ్వరుడిని "నా శిరస్సు అందరికీ పూజ్యనీయంగా వుండాలి. నా చర్మం నువ్వు ధరించాలి" అని కోరుకున్నాడు. తర్వాత తనను చంపేందుకు శ్రీహరికి అనుమతి ఇచ్చాడు. నంది తన కొమ్ములతో గజాసురుడిని పొట్ట చీల్చగా, లోపలనుంచి మహేశ్వరుడు బైటకు వచ్చాడు. హరి శివుడితో "చెడ్డవారికి ఇలాంటి వరాలు ఇవ్వకూడదు. ఇస్తే పాముకు పాలు పోసినట్టే అవుతుంది" అని చెప్పాడు. తర్వాత బ్రహ్మ, ఇతర దేవతలకు వీడ్కోలు పలికి తాను కూడా వైకుంఠానికి వెళ్ళిపోయాడు. శివుడు కైలాసానికి వెళ్ళిపోయాడు.

వినాయకుడి జననం:

కైలాసంలో ఉన్న పార్వతీదేవి తన భర్త అయిన మహేశ్వరుడు గజాసురుడి నుంచి బయటపడి కైలాసానికి వస్తున్నట్లుగా తెలుసుకుని, ఎంతగానో సంతోషించింది. అభ్యంగన స్నానం చేయడానికి వెళుతూ పరద్యానంలో తన చేతిలో ఉన్న నలుగు పిండితో ఒక బాలుడి బొమ్మను చేసి, అందంగా ఉండడం చూసి దానికి ప్రాణం పోసి, వాకిలి వద్ద కాపలాగా ఉంచి, స్నానానికి వెళ్ళింది.

ఇదిఇలావుండగా,మహేశ్వరుడులోపలికివస్తుండగాగుమ్మంలోవున్నపిల్లవాడుఅడ్డు చెప్పాడు. అప్పుడు మహేశ్వరుడు ఆ బాలుడిని తాను ఎవరిననేది తెలియచేసి లోనికి వెళ్ళడానికి ప్రయత్నించాడు, అయినప్పటికీ ఆ బాలుడు మహేశ్వరుడిని లోనికి వేల్లనివ్వలేదు. అప్పుడు కోపం తెచ్చుకున్న మహేశ్వరుడు త్రిశూలంతో ఆ బాలుడి కంఠం నరికి లోపలి వెళ్ళిపోయాడు. లోపలికి వెళ్ళిన మహేశ్వరుడిని చూసిన పార్వతీదేవి ఆనందంతో ఎదురువచ్చి పూజించి, కూర్చోబెట్టి మాట్లాడుతుండగా గుమ్మం వద్ద వున్న పిల్లవాడి ప్రసక్తి వచ్చింది. అప్పుడు మహేశ్వరుడు తాను చేసిన పనికి బాధపడి, తాను తీసుకు వచ్చిన గజాసురుడి శిరస్సును ఆ బాలుడికి అతికించి ప్రాణం పోశాడు. అతనికి 'గజాననుడు' అనే పేరు పెట్టి, పెంచుకోవటం ప్రారంభించారు.

గజాననుడు కూడా భక్తితో తల్లి తండ్రులకు సేవలు చేయసాగాడు. అనిందుడు అనే ఎలుకను వాహనంగా చేసుకుని తిరగటం మొదలు పెట్టాడు. కొంతకాలానికి పార్వతీ పరమేశ్వరులకు కుమారస్వామి పుట్టాడు. అతడు మహా వీరుడు. నెమలి అతని వాహనము.

విఘ్నేశాధిపత్యము

ఒకరోజు దేవతలు, మునులు, మానవులు పరమేశ్వరుని సేవించి, "విఘ్నములకు ఒక అధిపతిని ఇవ్వండి" అని కోరారు. తాను పెద్దవాడు కాబట్టి ఆ నాయకత్వ పదవి తనకే వుండాలని గజాననుడు కోరాడు. గజాననుడు పొట్టిగా వుంటాడు, తగిన అర్హతలు లేవు కాబట్టి అధిపత్యం తనకే ఇవ్వాలని కుమారస్వామి తండ్రిని కోరాడు.

మహేశ్వరుడు వారితో "మీలో ఎవరు ముల్లోకాల్లోని పుణ్య నదుల్లో స్నానం చేసి ముందుగా నా దగ్గరికి వస్తారో వారికి ఆ అధిపత్యం ఇస్తాను" అని చెప్పాడు.

కుమారస్వామి తన నెమలి వాహనం మీద ఎక్కి వేగంగా ముల్లోకాలలోని పుణ్య నదులలో స్నానమాచరించి తిరిగిరావడానికి వెళ్లిపోయాడు. గజాననుడు బాధపడుతూ తండ్రి దగ్గరికి వెళ్ళి నమస్కరించి "తండ్రీ, నా గురించి తెలిసి కూడా ఈ విధంగా చెప్పటం మీకు సరైనదా? మీ పాద సేవకుడిని, నాయందు దయ చూపి తగిన ఉపాయం చెప్పండి" అని కోరుకున్నాడు.

అప్పుడు మహేశ్వరుడు, గజాననుడికి "నారాయణ మంత్రం జపిస్తూ మూడు సార్లు తల్లి తండ్రుల చుట్టూ ప్రదక్షిణం చేస్తే సర్వలోక ప్రదక్షిణ చేసినట్లే, నారాయణుడు, నారములకు అధిపతి కావున అయన నామ స్మరణ, అన్ని తీర్థాలలో స్నాన ఫలితాన్ని ఇస్తుంది" అని చెప్పాడు. ఆ సూక్ష్మాన్ని గ్రహించిన వినాయకుడు అదే విధంగా చేశాడు. ఆ మంత్ర ప్రభావం వల్ల గంగానదిలో స్నానమాడేందుకు వెళ్ళిన కుమారస్వామికి తనకంటే ముందుగానే గజాననుడు ఆ నదిలో స్నానమాడి తనకు ఎదురుగా వస్తున్నట్టు కనిపించింది. అలా ఆయనకు మూడు కోట్ల ఏభై లక్షల నదులలో కూడా గజాననుడు తనకంటే ముందుగానే స్నానం చేసి తనకు ఎదురుగా వస్తున్నట్లు కనిపించాడు. ఇది చూసి ఆశ్చర్యపోయిన కుమారస్వామి, కైలాసానికి వెళ్ళి తండ్రి దగ్గర వున్న అన్న గజాననుడిని చూసి, నమస్కరించి, తన చేసిన పనికి నిందించుకుని "తండ్రీ, అన్నగారి మహిమ తెలియక ఆ విధంగా అన్నాను, క్షమించి ఆ ఆధిపత్యం అన్నగారికే ఇవ్వండి అని ప్రార్థించాడు.

భాద్రపద శుద్ధ చవితి రోజున మహేశ్వరుడు, గజాననుడికి విఘ్నాధిపత్యం ఇచ్చాడు. ఆ రోజు అన్ని దేశములవాళ్ళూ విఘ్నేశ్వరుడికి తమ స్థాయిని బట్టి కుడుములు, అనేక రకముల పిండి వంటలు, కొబ్బరికాయలు, పాలు, తేనె, అరటి పళ్ళు, పానకము, వడపప్పు మొదలైనవి

సమర్పించి పూజించారు. విఘ్నేశ్వరుడు సంతోషపడి కుడుములు కొన్ని తిని, కొన్ని తన వాహనమైన మూషికుడికి ఇచ్చి, కొన్ని చేతిలో పట్టుకుని, నిదానంగా సూర్యాస్తమయం అవుతుండగా కైలాసానికి చేరుకున్నాడు. అక్కడ ఉన్న తన తల్లి తండ్రులకు నమస్కారం చేయబోగా పాట్ట భూమికి తగిలింది కానీ, చేతులు మాత్రం భూమిమీద ఆనలేదు. అతి కష్టం మీద చేతులు ఆన్చినా నమస్కారం మాత్రం చేయలేకపోయాడు. ఈ విధంగా గణపతి కష్టాలు పడడడం మహేశ్వరుడి తలపైన ఉన్న చంద్రుడు చూసి పగలబడి నవ్వాడు. 'రాజదృష్టి సోకితే, రాళ్ళు కూడా నుగ్గవుతాయి' అన్న సామెత అనుసరించి వినాయకుడి పాట్ట పగిలి లోపల వున్న కుడుములు మొదలైనవి చుట్టుపక్కల దొర్లాయి. వెంటనే వినాయకుడు మరణించాడు.

పార్వతి ఏడుస్తూ చంద్రుని చూసి "పాపాత్ముడా! నీ దృష్టి తగిలి నా కుమారుడు మరణించాడు. కాబట్టి నిన్ను చూసిన వాళ్ళు పాపాత్ములై నీలాపనిందలు పొందుతారు" అని శపించింది.

ఋషిపత్నులకు నీలాపనిందలు

అది ఇలా ఉండగా, అదే సమయంలో సప్త మహర్షులు యజ్ఞం చేస్తూ తమ భార్యలతో అగ్ని ప్రదక్షిణం చేస్తున్నారు. అగ్నిదేవుడు ఋషి పత్నులను చూసి మోహించి, శాప భయంతో కోరిక తీరక రోజు రోజుకూ బలహీనంగా మారిపోవనారంభించాడు. అది అగ్నిదేవుని భార్య స్వాహాదేవి గ్రహించి అరుంధతీ రూపం తప్ప, మిగిలిన ఋషి పత్నుల రూపం ధరించి భర్తకు సంతోషం కలిగించింది. ఋషులు తమ భార్యల రూపంలో వున్న స్వాహా దేవిని చూసి తమ భార్యలే అనుకుని భ్రమపడి వారిపై కోపం తెచ్చుకున్నారు.

శాపం పలితంగానే ఋషి పత్నులకు ఈ నిలాపనింద కలిగింది. దేవతలు, మునులు, ఋషి పత్నులు ఈ నీలాపనిందలను గూర్చి పరమేష్టికి తెలిపారు. అతడు సర్వజ్ఞుడు కావటంతో అగ్నిదేవుడి భార్యే ఋషిపత్నుల రూపం దాల్చిందని తెలుసుకుని సప్త ఋషులను సమాధానపరిచి వారితో కూడా తాను కైలాసానికి వెళ్ళి ఉమామహేశ్వరులను సేవించి చనిపోయిన విఘ్నేశ్వరుని బతికించాడు. దానితో పార్వతీ పరమేశ్వరులు ఎంతో సంతోషించారు. అప్పుడు దేవతలు, మిగిలినవాళ్ళు "అమ్మా పార్వతీ, నువ్వు ఇచ్చిన శాపం వల్ల అన్ని లోకాలలో వున్న వారికి కీడు జరుగుతోంది. కాబట్టి దానిని ఉపసంహరించు" అని ప్రార్థించారు.

వారి ప్రార్థనలకు సంతోషించిన పార్వతి సంతోషంతో కుమారుని దగ్గరకు తీసుకుని ముద్దాడి "ఏ రోజున వినాయకుని చూసి చంద్రుడు నవ్వాడో, ఆ ఒక్క రోజు మాత్రము చంద్రుని చూడకూడదు" అని తెలియచేసింది.

అప్పుడు బ్రహ్మ, మొదలైన దేవతలు సంతోషిస్తూ తమ నివాసాలకు వెళ్ళిపోయారు.

భాద్రపద శుద్ధ చవితి రోజున మాత్రం చంద్రుని చూడకుండా జాగ్రత్త తీసుకుని సుఖంగా వున్నారు. ఈ విధంగా కొంతకాలం గడిచింది.

శమంతకోపాఖ్యానము

ద్వాపరయుగంలో ద్వారకావాసి అయిన శ్రీకృష్ణుని నారదుడు దర్శించి, ప్రార్థించి మాట్లాడుతూండగా "స్వామీ, సాయం కాలం అయింది. ఈ రోజు వినాయక చవితి కాబట్టి పార్వతీదేవి శాపం వల్ల చంద్రుడిని చూడకూడదు. నేను నా ఇంటికి వెళ్తాను, అనుమతించండి" అని గతంలో జరిగినదంతా చెప్పి స్వర్గానికి వెళ్ళిపోయాడు.

అప్పుడు శ్రీ కృష్ణుడు ఆ రోజు రాత్రి చంద్రుడిని చూడకూడదని పట్టణంలో చాటింపు వేయించాడు. శ్రీ కృష్ణుడు క్షీర ప్రియుడు కావటంతో ఆ రోజు రాత్రి ఆకాశం వేపు చూడకుండా పశువులశాలకు వెళ్ళి పాలు పితుకుతూ పాలలో చంద్రుడిని ప్రతిబింబం చూసి "ఆహా! నాకు ఎలాంటి ఆపద రానుందో" అని అనుమానించటం ప్రారంభించాడు.

కొన్నాళ్ళకు సత్రాజిత్తు సూర్యదేవుని వరంతో శమంతకమణిని సంపాదించి శ్రీకృష్ణుని చూడటానికి ద్వారకకు వచ్చాడు. శ్రీ కృష్ణుడు అతనికి మర్యాద చేసి ఆ శమంతకమణిని తనకు ఇవ్వమని అడిగాడు. అప్పుడు సత్రాజిత్తు "ఇది రోజుకు ఎనిమిది బారువుల బంగారం ఇస్తుంది. దీనిని ఏ ఆపదనికైనా ఏ తెలివితక్కువవాడు ఇవ్వడు" అన్నాడు. శ్రీ కృష్ణుడు ఊరుకున్నాడు.

ఒకరోజు సత్రాజిత్తుని తమ్ముడు ప్రసేనుడు శమంతకమణిని కంఠానికి ధరించి వేటాడేందుకు అడవికి వెళ్ళగా అక్కడ ఒక సింహం ఆ మణిని మాంసం అనుకుని ప్రసేనుడిని చంపిన ఆ సింహం ఆ మణిని తీసుకుపోవుచుండగా, ఒక భల్లూకం ఆ సింహాన్ని చంపి, ఆ శమంతకమణిని తీసుకుని తాను వుండే కొండ బిలానికి వెళ్ళి, తన కుమార్తె అయిన జాంబవతికి ఆటవస్తువుగా ఇచ్చింది.

మరునాడు సత్రాజిత్తు తమ్ముడి మరణ వార్త విని "నేను ఆ శమంతకమణిని ఇవ్వలేదని శ్రీ కృష్ణుడు నా తమ్ముడిని చంపి దానిని అపహరించాడు" అని తన పట్టణంలో చాటింపు వేయించాడు.

శ్రీ కృష్ణుడు అది విని, ఓహో ఇది చవితి రోజు పాలలో చంద్రుడిని చూసినందువల్లే ఈ నింద వచ్చింది అని భావించి, దానిని తొలగించుకొనేందుకు బంధు మిత్రులతో కలిసి అరణ్యంలో వెతకగా ఒక చోట ప్రసేనుడి కళేబరం, సింహపు కాలి జాడలు, భల్లూకం కాలిజాడ కనిపించాయి. వాటిని అనుసరించి పోతూ ఒక పర్వత గుహాద్వారంలో పరివారాన్ని వదిలి తానొక్కడే లోపలికి వెళ్ళి, అక్కడ ఉయ్యాలకి కట్టబడి వున్న శమంతకమణిని తీసుకుని తిరిగి వచ్చుచుండగా, అది చూసి అక్కడే ఆడుకుంటున్న జాంబవతి కేకలు వేసింది.

అంతలో జాంబవంతుడు రోషంగా అక్కడికి వచ్చి, అరుస్తూ, గోళ్లతో గుచ్చుతూ శ్రీకృష్ణుడిపై యుద్ధం ప్రారంభిచాడు. శ్రీకృష్ణుడు అతనిని కింద పడదోసి భీకర యుద్ధం ప్రారంభించాడు. ఆ విధంగా మొత్తం 28 రోజులు పోట్లాడారు. చివరకు జాంబవంతుడు శక్తిహీనుడై తనతో పోరాడుతున్నది రావణసంహారి అయిన శ్రీరామ చంద్రుడే అని అర్థం చేసుకుని, నమస్కరించి "దేవాదిదేవా! ఆర్త జన రక్షకా! నీవు త్రేతాయుగంలో రావణాది దుష్ట రాక్షసులను చంపేందుకు అవతరించిన శ్రీరామచంద్రుడవని అర్థం చేసుకున్నాను. అప్పుడు నన్ను మీరు నా మీద కరుణతో ఒక వరం కోరుకోమన్నారు. నేను తెలివితక్కువగా మీతో ద్వంద్వ యుద్ధం చేయాలని కోరుకున్నాను. త్వరలో అది జరుగుతుందని మీరు చెప్పారు. అది మొదలు మీ నామస్మరణ చేస్తూ అనేక యుగాలు గడుపుతూ వచ్చాను. మీరు ఇప్పుడు నా నివాసానికి వచ్చి నా కోరిక నెరవేర్చారు. నా శరీరం అంతా శిథిలం అయింది. ప్రాణాలు త్వరలో పోనున్నాయి. జీవితేచ్ఛ నశించింది. నా అపచారములు క్షమించి నన్ను కాపాడు. నీకంటే నాకు వేరే దిక్కు లేదు" అంటూ ప్రార్థించాడు. అప్పుడు శ్రీ కృష్ణుడు దయతో జాంబవంతుడి తన చేతితో నిమిరి "జాంబవంతా! శమంతకమణిని దొంగిలించానని నాపై వచ్చిన అపనింద తొలగించుకోవటం కోసమే వచ్చాను కాబట్టి శమంతకమణిని నాకు ఇవ్వు, నేను వెళ్ళిపోతాను" అని చెప్పాడు.

అప్పుడు జాంబవంతుడు శ్రీ కృష్ణునికి శమంతకమణితో పాటు, తన కుమార్తె అయిన జాంబవతిని కూడా ఇచ్చాడు. తన ఆలస్యం వల్ల ఆందోళన చెందుతున్న బంధువులతో, సైన్యంతో, శమంతకమణితో, జాంబవతితో కలిసి తన నగరానికి తిరిగివెళ్లాడు. తర్వాత ఒక శుభదినాన సత్రాజిత్తును, మిగతా పురపెద్దలను అందరిని పిలిచి జరిగినదంతా వివరించి, తాను తెసుకు వచ్చిన శమంతకమణిని ఇచ్చాడు. అప్పుడు సత్రాజిత్తు "అయ్యో, లేనిపోని నింద మోపి దోషానికి పాల్పడ్డాను" అని విచారించాడు. తిరిగి శమంతకమణితో పాటుగా తన కుమార్తె సత్యభామను కూడా ఇచ్చి, తన తప్పు క్షమించమని వేడుకున్నాడు. శ్రీ కృష్ణుడు ఒక శుభ ముహూర్తంలో జాంబవతీ, సత్య భామలను వివాహమాడాడు. అప్పుడు దేవతలు, మునులు శ్రీకృష్ణుడిని స్తుతించి "మీరు సమర్థులు కాబట్టి నీలాపనింద పోగొట్టుకున్నారు. మాలాటి వారు ఏమి చేయగలరు?" అని ప్రార్థించారు.

అప్పుడు శ్రీకృష్ణుడు "భాద్రపద శుద్ధ చవితి రోజున అనుకోకుండా చంద్రుని దర్శనమైతే, ఆరోజు గణపతిని పూజించి శమంతకమణి కథను విని పూజాక్షతలు తలపై వేసుకున్నట్లయితే నీలాపనిందలు పొందకుండా వుంటారు" అని చెప్పాడు. దాంతో దేవతలు, మునులు సంతోషించి తమ ఇళ్ళకు వెళ్ళిపోయారు.

సింహః ప్రసేనమవధీత్ సింహో జాంబవతా హతః।
సుకుమారకమారోదీః తవహ్యేష శమంతకః॥

ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి రోజున దేవతలు, మహర్షులు, మానవులు మొదలగువారు గణపతిని పూజించి, తమ కోరికలు నెరవేర్చుకుని ఆనందంగా వున్నారని - శాపమోక్ష విధానం శౌనకాది మునులకు వివరించిన తర్వాత, సూత - మహాముని తన ఆశ్రమానికి వెళ్ళిపోయాడు.

॥ గణపతి అథర్వణ శీర్షము ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః । భద్రం పశ్యే~మాక్ష~ భిర్యజత్రాః । స్థిరై~రం గై~స్తుష్టువాగ్ం~సస్తనూభి । వ్యశేమ దేవహితం యదాయుః । స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః । స్వస్తి~నః పూషా విశ్వవేదాః । స్వస్తి~నస్తార్క్ష్యో~అరిష్టనేమిః । స్వస్తి~నో బృహస్పతిర్దధాతు

॥ ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

॥ అథః గణేశాథర్వశీర్షం వ్యాఖ్యాస్యామః ॥

ఓం నమస్తే గణపతయే । త్వమేవ ప్రత్యక్షం తత్త్వమసి । త్వమేవ కేవలం కర్తాసి । త్వమేవ కేవలం ధర్తాసి । త్వమేవ కేవలం హర్తాసి । త్వమేవ సర్వం ఖల్విదం బ్రహ్మాసి । త్వం సాక్షా~దాత్మాసి నిత్యమ్ ॥ 1 ॥

ఋతం వచ్మి । సత్యం వచ్మి ॥ 2 ॥

అవ~త్వం మామ్ । అవ వక్తారమ్ । అవ శ్రోతారమ్ । అవ దాతారమ్ । అవ ధాతారమ్ । అవానూచానమవ~శిష్యమ్ । అవ పశ్చాత్తాత్ । అవ పురస్తాత్ । అవోత్తరా~త్తాత్ । అవ దక్షిణా~త్తాత్ । అవచోర్ధ్వ~త్తాత్ । అవా ధరా~త్తాత్ । సర్వతో మాం పాహి పాహి సమంతాత్ ॥ 3 ॥

త్వం వాఙ్మయః । త్వం చిన్మయః । త్వమా~నందమయః । త్వం బ్రహ్మమయః । త్వం సచ్చిదా~నందాద~ద్వితీయోఽసి । త్వం ప్రత్యక్షం బ్రహ్మాసి । త్వం జ్ఞానమయో విజ్ఞానమయోఽసి ॥ 4 ॥

సర్వం జగదిదం త్వత్తో జాయతే । సర్వం జగదిదం త్వత్త~స్తిష్ఠతి । సర్వం జగదిదం త్వయి లయమేష్యతి । సర్వం జగదిదం త్వయి ప్రత్యేతి । త్వం భూమి రాపోఽనలోఽనిలో నభః । త్వం చత్వారి వాక్పదాని ॥ 5 ॥

త్వం గుణ~త్రయాతీతః । త్వమ్ అవస్థా~త్రయాతీతః । త్వం దేహ~త్రయాతీతః । త్వం కాల~త్రయాతీతః । త్వం మూలాధార స్థితో~సిఽనిత్యమ్ । త్వం శక్తి త్రయాత్మకః । త్వాం

యోగినో ధ్యాయంతి నిత్యమ్ । త్వం బ్రహ్మా । త్వం విష్ణు~స్త్వం రుద్రస్త్వమింద్రస్త్వమగ్నిస్త్వం వాయుస్త్వం సూర్యస్త్వం చంద్రమాస్త్వం బ్రహ్మ భూర్భువః స్వరోమ్ ॥ 6 ॥

గణాదిం పూర్వ~ముచ్చార్య । వర్ణాదీం~స్తదనం~తరమ్ । అనుస్వారః పరతరః । అర్ధేందు~లసితమ్ । తారేణ బుద్ధమ్ । ఏతత్తవమను~స్వరూపమ్ । గకారః పూర్వ~రూపమ్ । అకారో మధ్యమ~రూపమ్ । అనుస్వార~శ్చాంత్య రూపమ్ । బిందు~రుత్తర రూపమ్ । నాదః సంధానమ్ । సగ్ంహితా సంధిః । సైషా గణేశవిద్యా । గణక ఋషిః । నిచ్రుత్ గాయత్రి చ్ఛందః । శ్రీ మహాగణపతి ర్దేవతా ।

ఓం గం గణపతయే నమః ॥ 7 ॥

ఓం ఏకదంతాయ విద్మహే వక్రతుండాయ ధీమహి ।

తన్నో దంతిః ప్రచోదయాత్ ॥ 8 ॥

ఏకదన్తం చతుర్హస్తం పాశ~మంకుశ ధారిణమ్ ।

రదం చ వరదం హస్తైర్బిభ్రాణం మూషక~ధ్వజమ్ ।

రక్తం లంబోదరం శూర్పకర్ణకం రక్త~వాససమ్ ।

రక్తగంధాను~లిప్తాంగం రక్తపుష్పైః సుపూజితమ్ ।

భక్తా~నుకంపినం దేవం జగత్కారణ~మచ్యుతమ్ ।

ఆవిర్భూతం చ సృష్ట్యాదౌ ప్రకృతేః పురుషాత్పరమ్ ।

ఏవం ధ్యాయతి యో నిత్యం స యోగీ యోగినాం వరః ॥ 9 ॥

ఓం నమో వ్రాతపతయే నమో గణపతయే ।

నమః ప్రమథపతయే నమస్తేఽస్తు లంబోదరాయ ।

ఏకదంతాయ విఘ్నవినాశినే శివ~సుతాయ

శ్రీవరద మూర్తయే నమో నమః ॥ 10 ॥

ఏతద~థర్వశీర్షం యోఽధీతే । స బ్రహ్మభూయాయ కల్పతే । స సర్వతః సుఖ~మేధతే । స సర్వవిఘ్నైర్నబాధ్యతే । స పంచమహా~పాపాత్~ ప్రముచ్యతే । సాయ~మధీయానో దివస కృతం పాపం నాశయతి । ప్రాత~రధీయానో రాత్రి~కృతం పాపం నాశయతి । సాయం~ప్రాతః ప్రయుంజానోఽ(అ)పాపో భవతి । సర్వత్రాధీయానోఽ(అ)పవిఘ్నోప~ వాన్

భవతి । ధర్మార్థ~కామ~మోక్షం చ విన్దతి । ఇదమథర్వశీర్షమ~ శిష్యాయ న దేయమ్ । యో యదిమోహాద్~దాస్యతి । స పాపీయాన్ భవతి । సహస్రా~వర్తనాత్ యం యం కామమ~ధీతే తం తం తమనేన సాధయేత్ ॥ 11 ॥

॥ ఫలశ్రుతి ॥

అనేన గణపతి~మభిషిం~చతి । స వాగ్మీ~భవతి । చతుర్థ్యా~మనశ్నన్~ జపతి స విద్యావాన్భవతి । ఇత్యథర్వణ~వాక్యమ్ । బ్రహ్మా~ద్యాచరణం విద్యాత్ । న బిభేతి కదాచనేతి ॥ 12 ॥

యో దూర్వాంకురైర్యజతి స వైశ్రవణోపమో భవతి । యో లాజైర్యజతి స యశోవాన్~భవతి । స మేధావాన్ భవతి । యో మోదకసహస్రేణ యజతి స వాఞ్ఛిత ఫలమవాప్నోతి । యః సాజ్య సమిద్భిర్యజతి । స సర్వం లభతే స సర్వం లభతే ॥ 13 ॥

అష్టౌ బ్రాహ్మణాన్ సమ్యగ్ గ్రాహయిత్వా । సూర్యవర్చస్వీ భవతి । సూర్యగ్రహే మహానద్యాం ప్రతిమా సన్నిధౌ వా జప్త్వా । సిద్ధమంత్రో భవతి । మహా విఘ్నాత్~ప్రముచ్యతే । మహా~దోషాత్ప్రముచ్యతే । మహాపాపాత్ప్రముచ్యతే । మహాప్రత్యవాయాత్ప్రముచ్యతే । స సర్వవిద్భవతి స సర్వవిద్భవతి । య ఏవం వేద । ఇత్యుపనిషత్ ॥ 14 ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః । భద్రం పశ్యే~మాక్ష~ భిర్యజత్రాః । స్థిరై~రంగై ~స్తుష్టువాగ్~సస్తనూభిః । వ్యశే~మ~దేవ హితం యదాయుః । స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః । స్వస్తి~నః పూషా విశ్వవేదాః । స్వస్తి~నస్తార్క్ష్యో~అరిష్టనేమిః । స్వస్తి~నో బృహస్పతిర్దధాతు

॥ ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

॥ ఇతి గణపత్యుపనిషత్ సంపూర్ణమ్ ॥

॥ శ్రీ విఘ్నేశ్వర దండకం ॥

శ్రీ పార్వతీపుత్ర లోకోత్తయ~స్తోత్ర సత్పుణ్య~చారిత్ర భద్రేభావక్త్రా మహాకాయ కాత్యాయనీనాథ~సంజాత స్వామీ వివా~సిద్ధి~విఘ్నేశ నీ పాద పద్మంబులన్ నీదు~కంఠంబు నీది బొజ్జ నీ మోము నీ మవుళి బాలేందు ఖండంబులు నాల్గు హస్తంబులు న్నీ~కరాళంబులు నీ పెద్ద వక్త్రంబు దంతంబు నీ~పదహస్తంబు~లంబోదరమ్ సదా మూశికాశ్వంబు నీ మందహాసంబు నీ~చిన్ని తొండంబు నీ~మరుగుజ్జు రూపంబు నీ శూర్పకర్ణంబు నీ నాగ~యజ్ఞోపవీతంబు నీ దివ్య రూమంబు దర్శించి హర్షించి సంప్రీతి

మొక్కంగ శ్రీగంధమున్ కుంకుమక్షతలాదులున్ పంకజముల్ తగన్ మల్లెలున్మొల్లలున్ మంచి చేమంతులున్ తెల్లగన్నేరులున్ మంకెనల్ పొన్నలున్ పువ్వులున్ మంచి ధూర్వంబులన్ తెచ్చి శాస్త్రోక్తరీతిన్ సమర్పించి పూజించి సాష్టాంగమున్ చేసి విఘ్నేశ్వరా నీకు టెంకాయ, పొన్నంటి~పండ్లున్, మరిన్మంచివౌ నిక్షుఖండంబులు నేగు~బండ్లప్పడంబుల్ వడల్, నేతి బూరెల్ మరిన్ గోదుమప్పంబుల్, పున్గులు~న్బూరెలు~న్గారెలున్ చొక్కమున్ చల్మిడిన్ బెల్లమున్ తెనేయున్ జున్ను బాలాజ్యమున్నాను~బియ్యంబు నామంబు బిల్వంబు మేల్ బంగరు పళ్లేమందుంచి నైవేద్యముంబంచ నీరాజనంబున్ నమస్కారముల్ చేసి విఘ్నేశ్వరా నిన్ను బూజింపకే యన్య దైవంబుల ప్రార్థనల్ సేయుటల్ కాంచనంబొల్లకే ఇన్ముదా గోరు చందంబుగాదె మహాదేవ యో భక్త మందార యో సుందరాకార యో భాగ్య~గంభీరమో~దేవ చూడామణి బంధుచింతామణి స్వామి నిన్నెంచ నేనెంత నీ దాస~దాసాన~ దాసుండ శ్రీదాంత రాజాస్వరాయుండ రామాభిదాసుండ నన్నిపుడు చేపట్టి సుశ్రేయుసిరిజేసి శ్రీమంతుగా చూచి హృత్పద్మ సింహాసనారుడతన్నిల్చి కాపాడుటే కాదు నిన్గెల్చి పార్థించు భక్తాళికిన్ కొంగుబంగారమై కంటికిన్ రెప్పవై బుద్ధియున్విద్యయు న్వాడియున్, పంటయున్, పుత్ర పౌత్రాభివృద్ధిన్, తగన్ కల్గగా జేసి పోషింపుమంటిన్ కృపన్ గావుమంటిన్ మహాత్మా యివే వందనంబుల్ శ్రీ గణేశా నమస్తే నమస్తే నమస్తే నమస్తేస్తూ నమః

॥ ఇతి శ్రీ వినాయక దండకం సంపూర్ణమ్ ॥

॥ సర్వేజనా సుఖినోభవంతు ॥